
గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభలో విల్లు ఎక్కుపెట్టి కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న సీఎం కేసీఆర్


గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనం

# గజ్వేల్.. జనజాతర

## ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

- ప్రభంజనంలా తరలివచ్చిన జనం
- ఆకట్టుకున్న కళాకారుల పాటలు

గజ్వేల్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. నియోజకవర్గం నలు మూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తన అభిమాన నేత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూడడానికి, ఆయన ప్రసంగం వినడానికి దండుగా కదిలివచ్చారు. దీంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. జెండాలు, ఫ్లెక్సీలతో గజ్వేల్ పట్టణం, సభ పరిసరాలు గులాబీమయమయ్యాయి. సీఎం కేసీఆర్ ప్రసంగానికి ఈలలు, చప్పట్లతో జేజేలు పలికారు. కళాకారుల బృందం ఆటపాట ఉర్రూతలూగించాయి.

*– గజ్వేల్/గజ్వేల్ అర్బన్/వర్గల్/ములుగు/మర్కూక్/జగదేవ్‌పూర్, నవంబర్ 28*


జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు


గజ్వేల్‌కు ర్యాలీగా తరలివస్తున్న మహిళలు


సీఎం కేసీఆర్ సభకు ర్యాలీగా తరలివస్తున్న మహిళలు


గజ్వేల్ ప్రజాఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు


ప్రజా ఆశీర్వాద సభకు డీసీఎం వ్యాన్లలో తరలివస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని బంగ్లా ఎక్కి ఆసక్తిగా వీక్షిస్తున్న జనం


సీఎం కేసీఆర్ సభకు ర్యాలీగా తరలివస్తున్న జనం